# పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారు



మధురం మధుహాసం,
మధువులు చిందే మోము
మృదుల సుమవళ్ళి -
దొగరు చిగురాకు -
దొడగు నునుమొగ్గ -
సురుచిర సుమహాసంబు మాపై కరుణించి మంగళాశాసనంబొసగె!
ఇరు ఇరుసుల బండి, ఇరువదవ సంవత్సర ప్రవేశ భాగ్యము
నొందినదనీ, ఇపుడీ ద్వితీయ మంగళాశాసన బలముతో
'ప్రముఖాంధ్ర' మరి
ఇరువది సంవత్సరములు నడుచునని నా విశ్వాసం!
ఘన శ్రీరామచంద్రుని చిరుమందహాసము వోలి
పరమహంస పరివ్రాజికాచార్యయౌ
శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారి
మకరంద మధుర పలుకుల నేమందు -
పోతనకు కూడ సాధ్యమౌనే!

– గోటేటి శ్రీరామారావు

SRIMANNARAYANA RAMANUJA YATHIBHYO NAMAHA

Tridandi Chinna Srimannarayana
Ramanuja Jeeyar Swamy

JEEYAR EDUCATIONAL TRUST
SITANAGARAM - 522 501
GUNTUR DISTRICT. A.P.
✆ (08645) 272929, 272353

Dt. :

శ్రీమాన్
జి. శ్రీ రామారావుగారు!
శ్రీమతే నారాయణాయనమః
అనేక మంగళాశాసనములు!
మీరు పంపిన లేఖలు చేరాయి. "ప్రముఖాంధ్ర' పత్రికను చూసాం.

20 సంవత్సరాల యాత్రను అన్నిరకాల ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, సాగించుకుంటూ రావడం ఓ పెద్ద యాగమే! సమర్థులుగ మీరా మహాయజ్ఞాన్ని నిర్వహించడం మీ సహనాన్ని, సామర్థ్యాన్ని నిరూపిస్తోంది. మన దేశంలోనే కాక విదేశాలలో గూడా ఉండే తెలుగు వారందరినీ ఉత్తేజితులను చేసే మీ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయం. ఇది ఉత్తరోత్తర అభివృద్ధి పథంలో ప్రామాణికంగా సాగించుయాత్రను కొనసాగించే మీరు ఆయురారోగ్యాలతో సుఖజీవనాన్ని అనుభవించగలగాలని, దానికి శ్రియఃపతి సర్వేశ్వరుడు మిమ్ములనుగ్రహించాలని ఆశిస్తున్నాం.

29/1/2014

JET Hyderabad. ✆ 040-23224426
E-mail - acharya27@yahoo.com Internet : www.chinnajeeyar.org




# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మార్చి 2014

సంపుటి : 20 **230** సంచిక : 3




## కాల కలికాల ప్రకృతిలో కలకల వైవిధ్యాలున్ననూ సమతుల న్యాయం పాటిస్తున్నది!

## – మానవుడొకడే సమతుల న్యాయం పాటించడం లేదు!! –

### – జయ' వత్సరమా! నీవు 'విజయ' వత్సరములా మత్సరములు సృజించకు తల్లీ! –

**'జయ' వత్సరమా! నీవు 'విజయ' వత్సరములా మత్సరములు సృజించకు తల్లీ**

**తల్లీ నిన్ను తలుస్తూ 'మస్తకమ్' అనే క్రొత్త పుస్తకపుటములు తెరుస్తున్నాను. నీ ఉల్ల మున మమ్మెలరన్నూ జాతి, కుల, వర్గ, ప్రాంతభేదములతో కాట్లాటలూ, కొట్లాటలూ లేకుండా కాపాడవలె తల్లీ! కలతల్లేని మమతలను తుడిచి పారేస్తాయమ్మా!**

'అన్నపూర్ణ' వంటి తెలుగు తల్లిని 'అన్నం' వేఱుగ, 'పూర్ణం' వేఱుగ విడదీస్తున్నారమ్మా!

పచ్చటి పంటచేలు, నులివెచ్చని గాలులు, వడిదడి లేని వానలు, తియ్యని మక రందము వంటి తెలుగు ఊసులు, ముక్తి ముచ్చట్లేగాక స్థిరచిర ఆరోగ్య సౌభాగ్యములు గూర్చే గోవులు, లేగలు, మురిపిస్తూ పరుగులెత్తే లేళ్ళు, పరవశిస్తూ క్రింది కొరిగే జలధారల జలపాతములు, నందనవనములు యెక్కడాలేని ఎడారిగా, మరుభూమిగా కనిపిస్తున్న తెలుగు పుడమిని చూస్తుంటే గుండెలు గుభేల్మంటున్నది!

ఎక్కడో పొదల్లో వనాంతరముల్లో ఉన్న పాములు, పులులు, చిరుతలు, ఏనుగులు వన / ఆవాసాన్ని విడిచిపెట్టి, జనవాసముల్లో ప్రవేశిస్తూ, పౌరులను పురములొదిలేట్లు చేస్తున్నాయ్. వీధుల కిరువైపులా ఉండే పచ్చని చెట్లు పోయి, అంతస్తులకంతస్తుల భవనాలకు వెరశిగా, గాలీ వెల్తురులు లేకపోగా ధూళీదూసరులు ఆవాసములందు ప్రవేశిస్తున్నాయ్. వీటన్నిటిని చూచి, సూర్యుడుగ్రరూపం ధరిస్తున్నాడు. చంద్రుడు శీతల చంద్రికలను కురిపించడం లేదు. శోభించే ప్రకృతి క్షోభిస్తూంది. పరహితమైన పరమ ధర్మమనుదగు మానవుడు దానవుడయ్యాడు. విశ్వహితమైన సమైక్య జీవన సౌందర్య నందన వన మెండిపోయినది.

పరోపకార పరాయణత పల్లవిల్లిన మన దేశమని, లలితోద్యాన పరంపరా శుకపికముల మధుర దనములు లేక భయంకర ప్రతిధ్వనములు వినవస్తునవి అన్న శ్రీకృష్ణదేవరాయని పలుకులు వినిపించవాయె!

**'ఏయే వేశ్యగణంబు నారసితిరేయే శిష్యుల దిట్టినా**
**రేయే కొంపల కంపుగొట్టితిరి, ఏయే తోటలంపీకినా**
**రామ దుష్ట విదుష్ట చేష్టలను చేసిరి భ్రష్టాశుంఠా నాకు జెప్పంగలదే!**
**–వెధవా, పోరంబోకా, బుస్సాగుస్సా లనుచు విధవైన మేలు, మగనికి తిది వెట్టును**
**కథలు వినును తీర్థములేగును అధముడవు దానికన్నను**
**విధవా, వెధవాయా శుంఠా వేంకట్రాయా–**

ఓ కవి అరిచి చరిచినట్లు – రెండు ప్రాంతాలు చేటి తిట్ల పర్వము శ్రవణం చేస్తూంటే ఈ దేశం, ఈ ప్రజలు, ఎంత హీనస్థితికి దిగిపోయినారని దిగులు కలుగు తూంది.


**కోయని నిద్దురలేపే కోళ్ల గొంతులు**
**కోస్తావెందుకరా? యని నొచ్చు కున్న**
**జంధ్యాల పాపయ్యశాస్త్రిగారి పద్యపాదము వినిపిస్తున్నది.**
**తాను తన పండుతినబోదు, తేనెయరటి, తాను తనపాలు గ్రోలదు ధన్యసురభి**
**తాను తన త్రావి గ్రోలదు తమ్మిపోవు జగతిని నరుడొకడే నరకుడు!**

–అన్న వేంకట పార్వతీశ కవుల మాటలు నా వీనులందు సమ్మెట పోటులు వేస్తు న్నవి. మరి యిరువురి ప్రాంతాలలోని విజ్ఞులైన నాయకులు, న్యాయవాదులు, న్యాయ కోవిదులు, ఇతర విజ్ఞుల వీనుల కెందుకు సోకలేదో! సుభాషితాలూ, సజ్జనసాంగత్యులు ఒజ్జన లేకనా?

మణులు తలమీద ఉన్నంత మాత్రమున విషసర్పము సాధువుగా మారనట్లు – ఎంతటి విద్యావంతుడైనా చెడ్డవాడు చెడ్డవాడేనన్న సామ్యమును నన్వయించుకోవాలా? అవినీతి విత్తును నాటినపుడు మూలము వేళ్ళు, కాండము, కొమ్మలు, రెమ్మలు, ఆకులు, కాయలు, ఫలములు పైకి ఒకమారు బాగా కనిపించిననూ, అవి ఎంతమాత్రమూ సేవింపదగినవికావు, వాటి ఆకులు, ఫలాలు భువిపై బడినా భువి విషతుల్యము కాదు. కానీ అదే విషనాయక వృక్షమైతే భూమి, నీరు, నదులు, నదములు, బంగారం కాదగిని పసిడి వయసు పిల్లలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, న్యాయ పరిరక్షకులైన న్యాయశీలురు, ఉద్యోగులు అందరూ విషవృక్షపు కాండము, కొమ్మలు, రెమ్మలు, ఆకులు, కాయలు, ఫలములు సమస్తం విషతుల్యమైన చందంగా పై వారందరూ మందభాగ్యులై అసువుల్ని కోల్పోయారు. కానీ, నాయకుల ప్రాణాలు క్షేమంగానే ఉన్నాయి. వారి మరణాలు ఆ నాయకులకు ఊతమవుతున్నాయి; కూత (తిట్టు) పెట్ట కలుగుతున్నారు.

పేడపురుగు నేలమీదనున్నవి తిని వ్యర్థ నిర్మూలనం చేస్తుంది. పక్షులు పండ్లు తిని రెట్టలు వేసి భువిలో పడిన విత్తనాల విస్తరణ ద్వారా వృక్షకోటి ఉత్పత్తికి కారణ మవుతున్నది.

మనిషి మాత్రం ఏపుగా పెరిగిన వృక్షాలను కొట్టి – దొంగతనంగా అమ్ముకోవడం, శేషాచలం అడవుల్లోని ఎర్రచందన విక్రయములే సాక్ష్యం. బాచా బూచన్నలలో బాచన్నే పెద్దబూచి అన్నట్లు ప్రభుత్వోద్యోగుల సహకారం లేనిదే వారాపనిని చేయలేరు. మధ్యలో చస్తున్నది పోలీసులూ, వనకాపాలాకాసే వక గార్డులే! ఇక్కడ పోలీసులూ, కాశ్మీర్‌లో సైన్యమూ చస్తుంటే పాలకులకు కించిత్ బాధలేదు. విజయవత్సరమమ్మా! అరవై సంవత్స రాల తరువాత వచ్చినదానివని సంబరపడితే మిన్న కున్నావు. 'జయ' వత్సరమమ్మా! నీవైనా కాపాడగలవని విశ్వసిస్తున్నా మమ్మా! సమతుల న్యాయం పాటించని వారిని కఠినంగా శిక్షించు. దుష్టశిక్షణకూ శిష్టరక్షణకూ నీవే తగినదానివని విశ్వసిస్తున్నాం. మా విశ్వాసమును వమ్ము చేయకుమని విన్నపం చేస్తున్నాము.



బుధజన విధేయుడు
**– గోటేటి శ్రీరామారావు**

శ్రీమద్ మనోవిలాస శ్రీమహాలక్ష్మీ ప్రకాశ శ్రీమన్నారాయణా! నీ వొకసారి అవతరించవలసిన అవసరం ఉన్నది తండ్రీ! బీడువారిన ఆంధ్ర నివాసం సస్యశ్యామల కోమలం కావాలి! నీ పాదాల్నుంచీ ప్రవహిస్తున్న జలధులు ప్రక్షాళనం కావాలి మహాప్రభూ!


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

సర్వోన్నతమైన వాణిజ్యస్థాయికి ఎదగడం సాధారణ విషయం కాదు, అందరికీ అది సాధ్యం కాదు. జి.ఎం.ఆర్.కే సాధ్యమయింది. బహు వాణిజ్య సంస్థల అధినేత శ్రీ గ్రంధి మల్లిఖార్జునరావు నిలువెత్తుకు నిలిచి ఉన్న సాక్ష్యం. మా కుటుంబ భగవద్గీత అంటారు. రెండే రెండు దశాబ్దాల కాలంలో సాధారణ వ్యాపారవేత్త స్థాయి నుంచి సర్వోన్నతమైన వాణిజ్యవేత్తగా అంతర్జాతీయ వాణిజ్యరంగంలో అంత ఎత్తుకు ఎదగటం వెనుక ఆయన అవిశ్రాంత కృషి, నమ్మినవ్యాపారవిలువలు, కుటుంబ సంస్కారం ఇప్పటికీ ఆచరించదగ్గ వాణిజ్య సూత్రాలు. ఇప్పటికీ ఆచరించిచూపుతున్న జీవన సత్యాలు ఎన్నో ఉన్నాయి.

ఒక్క సంతకం పెట్టడానికైననూ సమయం ఉండని శ్రీ రావుగారి హృత్కమలం వికసించి మనస్సుతో తీరుబడి చేసుకుని శుభాకాంక్షలు పంపారు. చిటుకేస్తే చాలు అంతర్జాతీయ పత్రికలు ఆయన ముందు వరుసకట్టి వాలతాయి. అయినా 'ప్రముఖాంధ్ర'ను సమయం చేసుకుని చదువుతూంటారు. వారికి ప్రత్యుభాశీస్సులు చెప్పగల శక్తి గలదా! – అని నేను సాలోచన చేయలేదు. నా ధర్మాన్ని పాటిస్తున్నాను.

– గోటేటి శ్రీరామారావు



**ప్రపంచ ప్రసిద్ధ పారిశ్రామిక సంస్థ జి.ఎం.ఆర్. సామూహిక సంస్థల అధినేత**
**శ్రీ గ్రంథి మల్లిఖార్జునరావు గారి శుభాకాంక్షలు**

Dear Sri Ramarao garu,

Iam very happy to know that you were facilitated at Jillelamudi on the occasion of Nannagari Satasamvatsarotsavam. My congratulations and felicitations.

I am also very happy to know that on completion of 81 years are celebrating Sahasra Chandrodaya Darssana Utsavam. I wish that God bless you with 100 years of longevity with good life and wellbeing. We need your blessings.

Thank you for your kindly words of appreciation.


Regards

**G.M.RAO**

# పింగళి సూరన

భారతీయ సనాతన (పురాతన ప్రజాధర్మం) ధర్మమును ప్రతిబింబింపచేసిన కవులలో మనం నన్నయభట్టు, తిక్కన సోమయాజి, ఎఱ్ఱాప్రెగడలను దక్క మరియొకర్ని చెప్పలేము! బమ్మెర పోతన, శ్రీనాథులను చెప్పగలం. వీరందరితో చెప్పుకోదగిన ఓ గొప్ప తెలుగు కవి యున్నారు. ఆయన పేరు పింగళిసూరన. (పలువురు పూర్వకవులు తమ యింటిపేరును క్రమం తప్పకుండా ముందు చెప్పుకునేవారు. వారి వంశావళి చెప్పుకునేవారు. కానీ యీ చరిత్రాత్మకుడైన గొప్ప తెలుగుకవి – ఇప్పటివారికెందరికో ఎరుక కాగలడని అనుకోను.

ఈయన ఔన్నత్యం– వీరు రచించిన 'రాఘవపాండవీయం' మహా కావ్యం పేరిడడం ద్వారానే విశదమవుతున్నది. సూర్య చంద్ర వంశ రాజులైన ఇక్ష్వాకు, కౌరవ వంశరాజులను (అనగా రామాయణ, భారత కావ్యములలోని రససారాన్ని పిండి యీ పద్యకావ్యాన్ని రచించారు. దీనిని ద్వర్థికావ్యము (రెండు ఇతిహాస విషయములను గూర్చి వ్రాసిన కావ్యము అని అర్థము.) ఈయన శ్రీకృష్ణదేవ రాయలు కాలంలోని అష్టదిగ్గజ కవుల లోని ఒకరు. కృష్ణదేవరాయలి కాల మనగానే వత్సరశకములు చెప్పవలసిన పనిలేదు. అయిననూ పింగళి సూరన 1566 సం॥ము వాడు. ఈయన స్వగ్రామమమైన పింగళి గ్రామము పేరిటనే వీరికాయింటి పేరు వచ్చినది. వీరు ఆరువేల నియోగి బ్రాహ్మణ కుటుంబీకులు. పింగళి అమరనార్యులు, అబ్బమ్మ దంపతుల కుమారుడు. ఈ 'రాఘవ పాండవీయం' శైలి ఓ ప్రత్యేకతను సంత రించుకున్నది. ప్రఖ్యాత గ్రంథము 'అమర కోశాన్ని' పక్కనబెట్టుకుని చూచినపుడు సూరన గారు ఇతర భాషా పదాలను ఎంత చక్కగా యిముడ్చుకున్నారనే విషయం విదితమవుతుంది. వీరి యితర రచనలు కళాపూర్ణోదయం, గరుడపురాణం, ప్రభావతీ ప్రద్యుమ్నం. అన్నీ ఇతిహాస గ్రంథసారములే!



ఇతిహాసము అనగానే ఇది జరిగినదని అర్థము. నిక్కమైన చరిత్రము.

అందునా సూరనగారు అర్థాన్వయ, శబ్దాన్వయ శ్లేషలను చక్కగా వాడారు. రామ, భారత కథను ఒకే కావ్యంలో వస్తువుగా తీసుకోవడం విశేషం. నా చిన్నతనమున రాజమహేంద్రవరములోని అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి గారనే హరికథా కథకులు కృష్ణరాయబారం, క్రిప్సు రాయబారము కథలను (ఒకటి భారత ఇతిహాసము, మరొకటి భారతదేశంలో బ్రిటిషువారాడిన క్రిప్సు దొర రాయబార విన్యాసము) కలిపి హరికథగా చెప్పేవారు.. పూర్వము కవులు రచనములను చదువకపోయిననూ ఆ కవుల పేరులనైననూ తెలుసుకొనుట మన కనీస ధర్మము. ❑

# జీవగడ్డలో శ్రీలు పండించే నాగార్జున సాగరం



## ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేయడానికి 'మనవారు- అమెరికన్లు, బ్రిటిష్ దొరలు విశేష కృషిచేసారు!

**నెహ్రూగారు ఇష్టపడకపోయినా, మన తెలుగు ఇంజనీర్ డా. కె.యల్. రావు విశేష పట్టుదలతో నెహ్రూను ఒప్పించడం, ఆయనే వచ్చి శంకుస్థాపన చేయడం గొప్ప విషయాలలో కెల్లా గొప్ప విషయం. ఒ॥సం॥రాలైన ఇందిరా దత్తుగారి తండ్రి మునుగాల జమీందారుగారు, మామగారైన వెలగపూడి రామకృష్ణగారు పట్టుదలతో యిచ్చిన సహకారం మరువరానిది. ఈ వ్యాసానికి మూలకారకుడు, నామిత్రులూ, శ్రేయోభిలాషీ, కీర్తిశేషుడైన బిఎస్సార్ కృష్ణ వ్యాసం మూలాధారం. ఆయన మనతెలుగు వారి సంక్షేమాన్ని గౌరవించడం, ఆరాధించడంలో శ్రీ ఎన్నార్ చందూర్, నేనూ (బి.ఎస్సార్ కృష్ణ) మీరూ (గోటేటి శ్రీరామారావు) ముప్వురం ఉన్నాం అన్నారు. మా ముప్వురిలో ఎన్నార్ చందూర్, బి.ఎస్సార్ కృష్ణ కూడపలుక్కుని కృష్ణసాయుజ్యానికి వెళ్లిపోయారు. నన్ను సృష్టికాధార పురుషుడు, ఆది దేఁవుడూయైన శ్రీకృష్ణుని చరిత్ర - నా ఆత్మ సంక్షోభసమ్మిశ్ర గ్రంథాన్ని వ్రాయడానికి ఆ భగవంతుడు ఉంచాడేమో!**


అలనాటి నలంద విశ్వవిద్యాలయం అధ్యక్షులు ఆచార్య నాగార్జునుడు గొప్ప నిర్మాణ శాస్త్రకోవిదుడు (ఇంజనీరు). 1800 సంవత్సరాలకు పూర్వమే నేటి బీహారు రాష్ట్రంలో గంగానది వరదలకు అడ్డుకట్టలు నిర్మించిన మేటి. కృష్ణానది నుంచి ఏలేశ్వరం వరకూ కాలువలు త్రవ్వించి, జలమార్గాలు నిర్మించి, సముద్రవ్యాపారంలో ఆంధ్రదేశానికి అగ్రతాంబూలం చేకూర్చిన మహనీయుడు. ధాన్యకటకం (గుంటూరు జిల్లాలో ఈనాటి ధరణికోట) ఘంటసాల (కృష్ణాజిల్లా) ప్రాంతాలను సస్యశ్యామలంగా, బంగారు భూములుగా మార్చటానికి ఆనాడు ఆయన తలపెట్టిన పథకాలు నాటి పాలకుల వ్యతిరేకతచే నెరవేరలేదు. పలనాటి సీమలోని నాగార్జున కొండ నాటి శ్రీపర్వతం. నలంద విశ్వవిద్యాలయం విడిచివచ్చిన నాగార్జునాచార్యుని ఆకర్షించిన సుందరప్రదేశం. ఇంత విశాలదేశంలో ఆయన ఈ శ్రీపర్వతాన్నే ఎందుకు నివాసంగా చేసుకొన్నాడు? అక్కడ ప్రశాంతవాతావరణం ఆయనను ఆకర్షించి ఉండవలె. ఆయన ఇంజనీరు. కృష్ణానది జీవనది. ఆలంపురం వద్ద ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించే లోపల ఈ నది మహారాష్ట్ర మైసూరు ప్రాంతాలలో పెద్దమిట్ట పల్లాలగుండా ప్రవహించి, ఆంధ్రదేశంలో ఉరవడి తగ్గి కొంత ప్రశాంతత వహిస్తుంది. కనుక ఈ నదీజలాన్ని పట్టి బంధించి, తెలుగు నేలకు నీరుపెట్టి పంటలు పండించే అవకాశం ఆయనకు ఇచట బాగా కనపడింది. అదీకాక శ్రీపర్వతం మొదలు ఘంటసాలవరకూ కృష్ణాలోయ ప్రాంతభూములు సారవంతమైనవి. ఈ జీవగడ్డలో శ్రీలు పండించ వచ్చుననకున్నాడా ఇంజనీరింగు పండితుడు. ఆనాడు ఆ మహామేధావి, ఆ ఉద్దండ నిర్మాణ శాస్త్ర పండితుడు కన్న కలలు పండే సమయం రమారమి రెండు వేల సంవత్సరాల అనంతరం నెరవేరింది. కృష్ణాలోయ అభివృద్ధికి ఆచార్య నాగార్జునుడు భావించిన పథకం అమలు 1852 లో సర్ ఆర్థర్ కాటన్, మన ఇంజనీర్ డా॥ కె.ఎల్. రావు ప్రభృతులు విజయవాడ వద్ద ఆనకట్టను నిర్మించ డంతో ప్రారంభ మైంది. నాగార్జున సాగర నిర్మాణంతో పూర్తిఅయినది.

ఈ ప్రపంచంలో మొత్తం 32 కోట్ల 60 లక్షల ఘనమైళ్ల పరిమాణం గల నీరు ఉన్నవిషయం విజ్ఞులు గ్రహించారు. దీనిలో నూరింట 97 వంతులు సముద్రాలలో కలుస్తున్నది. రెండువంతులు ఘనీభవించిన మంచుగడ్డ రూపంలో ధ్రువప్రాంతాలలో ఉంటున్నది. ప్రపంచ జలసంపదలో వెయ్యింట ఎనిమిది వంతులు (0-8 శాతం) మాత్రమే మానవులకు ఉప యోగపడుతుంది. ఇందులో సైతం చాలా భాగం మానవుని అసామర్థ్యం వల్లనో, అశక్తత చేతనో, అలక్ష్యం వల్లనో వృధాగా సముద్రాలలో కలిసి పోతున్నది. అందుచేతనే పంటలు పండే నేలకు నీటిని పూర్తిగా, పుష్కలంగా వినియోగించుకొనటం నేటికీ జరగటం లేదు. ఆనాటి నాగార్జునుని వలన ఈనాడు ఎందరో నిర్మాణశాస్త్ర పండితులు, ప్రజాహితాభిలాషులూ నదీ జలప్రవాహాలను బంధించి బంగారుపంటలు పండించి జీవితాన్ని సుసంపన్నం చేయాలని బృహత్ప్రయత్నాలు చేసారు. అటువంటిదే ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టు. నల్గొండ జిల్లాలో నందికొండ గ్రామం వద్ద ఆచార్య

(తరువాయి 7వ పేజీలో)



**అప్పటి అమెరికన్ రాయబారి శ్రీ గాల్ బ్రైత్ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కార్మికుల మధ్య రాళ్ళెత్తుతున్న దృశ్యం**




**58 లక్షల ఖర్చుతో నిర్మించిన నాగార్జున సాగర్ కుడి కాలువ సొరంగ దృశ్యం**

## నంది కొండ వచ్చింది

నంది కొండ వచ్చెనురో రన్నో రైతన్నా
నీ కష్టమంతా తీరునురో రన్నో కూలన్నా!

నురుగులు గ్రక్కే పంటకాల్వలతో
అందము చిలికే ఆకుతోటలతో
చక్కెర సిమెంటు ఫ్యాక్టరీలతో
తీర్చివేసినా తారురోడ్లతో - నందికొండ

ఆంధ్రనాయకుల ఆందోళనతో
కాంగ్రెసుమంత్రుల కార్యదీక్షతో
గౌర్నరు త్రివేది కలము పోటుతో
జహ్వారులాలుని చల్లని దయతో - నంది

నందికొండ యన కొండగాదురా
నాగార్జున రుషి సాగరమ్మురా
చిందులుద్రొక్కే కృష్ణవేణిరా
దీనుల బ్రోచే, తెలుగుతల్లిరా! - నంది

తెలంగాణ పేదరికం తీరే
తెనుగుగడ్డ క్షామము చల్లారే
దేశౌన్నత్యం పొంగులుదేరే
దివ్య భోగములు బహు సమకూరే! - నంది

ఇంద్రభవనములు వెలయగలవురా
పండ్లతోటలూ ప్రబలగలవురా
బంగరు తీగెలు పండగలవురా
ప్రజల కష్టములు పడిమారునురా! - నంది

కూడుగుడ్డలకు కొరతే లేదు
జొన్న సంకటికి చోటేలేదు
తైరన్నమునకు తావేలేదు
బండచాకిరీ బాధేలేదు! - నంది

బంజరు భూముల పంటపండెరా
చౌటిపర్రలకు కాళ్ళు వచ్చెరా
మూడుపువ్వులతో ఆరు కాయలతో
పల్లెనాటి ప్రభ మిన్నుముట్టెరా!- నంది

- కొసరాజు



# ఆ నవ్వులో ఎన్నెన్నో సహస్రచంద్రికల ఆనందం ఉన్నది!

## న్యూజెర్సీ అసెంబ్లీలోని తెలుగువారి ఆనందజ్యోతిర్మయుడు చివుకుల ఉపేంద్ర!


వరుసగా ఏడవ పర్యాయం న్యూజెర్సీ అసెంబ్లీకి ఎన్నికైన మొనగాడు!
కించెత్గర్వం లేనివాడు! నెల్లూరివాడు! పున్నమినాటి పూర్ణశశాంకునిలా నవ్వుతూ,
అందరి సమ్మతమున నెగ్గుకు వస్తున్నవాడు!

## ఇద్దరు ప్రగతి రథ కారకులుండడం తమిళ ప్రజలూ! తెలుగు ప్రజలు లబ్ధిపొందే అవకాశాలు కలిగాయి!!



### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి చిరంజీవి జయలలిత 66వ జన్మదినోత్సవాలకు ఆనంద పులకాంకితుడనవుతున్నాను. ఆమె ప్రజాభ్యుదయం కోసం అమలు జరుపుతున్న పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలూ ఆదర్శంగా తీసుకోవాలి. ప్రతీ విషయానికీ తప్పులెన్నడం పరమహంసల వంటి ప్రజలు, ప్రతిపక్షనాయకులు అరచి చరచడం పాడి కాదు. పాలకుల్ని నీరసపరిచినందున దేశం బలహీనమవుతుంది. మళ్లీ విదేశీ పాలనకు అవకాశమిచ్చినవారమవుతాం. జయలలిత అమలు జరుపుతున్న ప్రజా సౌభాగ్యపతకాలను ఇతర ఏ రాష్ట్రంలోనూ అమలు జరపడం లేదు. ఇది దేశ ప్రజల దురదృష్టమే అనుకోవాలి. జీతే రహో బేటా! చిరకాలము ఆరోగ్య సౌభాగ్యాలతో జీవించమ్మా!



### రాష్ట్ర గవర్నరు

తమిళనాడు రాష్ట్రం ఏర్పాడ్డాక ఎందరో తెలుగువారు గవర్నర్లుగా వచ్చారు. శ్రీ. పి.ఎస్.రామమోహనరావుగారి పాలనా దక్షతను చూపించే సమయంలో ఆయనకు కేంద్రం అవరోధం కల్పించింది.

రాజకీయ చతురుడూ, సహృదయుడూ, సౌజన్యుడూ మాన్యుడైన శ్రీ కొణిజేటి రోశయ్య రావడం, ఎంతో గర్వ కారణమైంది. తమిళ ప్రజలతో బాటు, తెలుగు ప్రజల అవసరాలను, అభివృద్ధినీ కాంక్షించిన 81 సం॥ముల సౌజన్యమూర్తి, సర్వుల అభిమానాన్నీ పొందుతున్నారు. జయలలితతో సఖ్యమార్గాన్ని అనుసరిస్తున్న శ్రీ రోశయ్య మంచితనాన్ని తెలుగువారు సద్వినియోగపరచుకోవాలి - అంటే తెలుగువారు ముక్త నాదంతో వారి ఉపకార సంపత్తిని పొందాలి. జయహో రోశయ్యగారూ! జయహో.

**(6వ పేజీ తరువాయి)**

నాగార్జునుడు వసించిన కొండకు ఏడుమైళ్ల సమీపంలో ఈ ఆనకట్ట నిర్మాణం జరిగినది. ఇక్కడ నిర్మించిన జలాశయానికి కృష్ణానదీలోయ అభివృద్ధి భావనకు మూల పురుషుడు నాగార్జునుని పేరును పెట్టినవారి విజ్ఞత ప్రశంసనీయం. సమంజసం.

పులిచింత ఆనకట్ల అనేదానితో ప్రారంభమైన ఆలోచన నందికొండ ఆనకట్టగా మారి, కృష్ణా - పెన్నార్ పథకం అనే అవరోధాన్ని అధిగమించి, నాగార్జున సాగరుగా స్థిరపడింది. మొదట ఇక్కడ ఆనకట్ట నిర్మాణానికి వీలులేదని కొందరు అన్నారు. ప్రసిద్ధ ఆంధ్ర నిర్మాణశాస్త్ర కోవిదులు డాక్టర్ కె.ఎల్.రావు, మరికొందరు అప్పటి హైదరాబాదు ఇంజనీర్లు కలిసి ఆనకట్ట నిర్మాణానికి తగినచోటు కనుపించక పోతుందా అని బయలుదేరారు. వారికి నందికొండ గ్రామం వద్ద నదికిరువైపులా ఎదురెదురుగా నిలిచిన రెండు కొండపాయలు కనిపించాయి. ఆనాడు వెతుకబోయిన లత కాలికి తగిలిందన్న ఆనందంతో వారు నృత్యం చేశారట కూడా! అక్కడ ఆనకట్ట నిర్మించటానికి అన్నివిధాలా అనువైనచోటు అని ఇంజనీరింగు పండితులు అనుకొన్నారు. పలువురు ప్రజానాయకులు ప్రభుత్వం చేత ఈ నిర్మాణ పథకాన్ని అంగీకరింపజేయటానికి అనవరతం సఫలకృషి సాగించారు. ప్రభుత్వంవారు దీనిని చేపట్టడానికి తోడ్పడ్డారు.

కృష్ణానది సముద్రమట్టానికి 4,700 అడుగుల ఎత్తు ప్రదేశంలో పుట్టి, 775 మైళ్ళ దూరం మెట్టి, బంగాళాఖాతంలో చేరుతుంది. పుట్టిన చోటునుంచి 100 మైళ్ళు చేరేలోపలే 1900 అడుగుల ఎత్తుకు దిగుతుంది. అక్కడి నుంచి 300 మైళ్లు ప్రవహించి 400 అడుగులకు దిగుతుంది. ఎంత ఉరవడితో మిట్టపల్లాలగుండా పరుగిడుతూ వచ్చిన కృష్ణా నది ఆంధ్రదేశంలో ప్రవేశించగానే సమతల భూమిపై ప్రశాంతతను సంతరించుకుని, నిండుకుండవలె తొణకకుండా ప్రవహిస్తుంది. సున్నం, కాంక్రీటుతో నిర్మించిన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మించిన చోట వెడల్పు 3100 అడుగులు, 409 అడుగుల ఎత్తుగలఆనకట్ట తలపెట్టి నిర్మించారు. ఆనకట్ట మొత్తం పొడవు దాదాపు మూడు మైళ్లు. ఇది ప్రపంచంలో కెల్లా పొడవైన సున్నపు ఆనకట్ట.

110 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల నాగార్జునసాగర సుందర దృశ్యం చూడ ముచ్చటగొల్పుతుంటుంది. ఈ జలాశయంలో నీటి ప్రమాణం 39,988,08,00,000 ఘనపు టడుగులు ఉంటుంది. దేశంలోకెల్లా పెద్ద మానవనిర్మిత జలాశయం ఇదే! ప్రపంచంలో పెద్ద కృత్రిమ జలాశయాలలో మూడవస్థానం ఆక్రమిస్తుంది. 276 మైళ్ళ పొడవు ఉండే కుడికాల్వ ప్రపంచంలోని పెద్ద పంట కాల్వ. దీనికి 3300 మైళ్ళ ఉపకాల్వలు, 9000 మైళ్ళ పిల్ల కాల్వలు ఉన్నవి. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలో సుమారు 20 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు, ఈ కాలువల గుండానే లభిస్తుంది. ఎడమకాల్వ పొడవు 140 మైళ్లు ఉంటుంది. ఇది నల్గొండ, ఖమ్మం, కృష్ణాజిల్లాలలో 10 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు అందిస్తున్నది. ఈ ప్రాజెక్టు 35 లక్షల ఎకరాల పొలానికి సేద్యపు నీరు లభిస్తున్నది. సాలుకు 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 50,000 టన్నుల పంచదార అదనంగా ఉత్పత్తి అవుతుంది. 4,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

అమెరికా నాగార్జున సాగరు ప్రాజెక్టుకు 65 కోట్ల రూపాయల దాకా సహాయం చేసింది. మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఇది దాదాపు సగందాకా ఉన్నది. ఆనకట్ట నిర్మాణానికి అయ్యే ఖర్చులో కొంత భాగానికి పంటకాల్వల త్రవ్వకానికి ఈ ధనం వినియోగపడింది. నాగార్జున సాగర్ నిర్మాణం ఆధునిక ఇంజనీరింగు అద్భుతాలలో ఒకటి. ఈ నిర్మాణంలో ఎందరో కార్మికులు, ఇంజనీర్లు, సాంకేతికులు, తదితర నిపుణులు ఈ ఆనకట్టపైన, కాల్వల త్రవ్వకంలోను పనిచేశారు.

ఆంధ్రరైతులు, భవిష్యత్తులో పుష్కలంగా ఆహారం పండిస్తారని వారి భావించినారు. ఒక్కొక్క అమెరికన్ రైతు దాదాపు 30 మంది ఇతరులకు సరిపడే ఆహారం పండిస్తాడు. సౌకర్యాలు కల్పిస్తే ఆంధ్రరైతులు వారికే విధంగాను తీసిపోరు. దేశంలో ఆహారం సమృద్ధిగా పండించే కృషికి నాగార్జున సాగరం గొప్పగా తోడ్పడుతున్నది. దేశంలో ఇది ఒక మానవ సౌభాగ్యాలయం. ●

# బ్రౌన్ దొర తెలుగు సాహిత్య వాకిట రంగవల్లులద్దారు!

## - ఇంద్ర ధనస్సు రంగుల వెలుగుల కస్తూరి, తిలకములద్దారు!! -

తెలుగు భాషా సాహిత్యాల సముద్ధరణకోసం జీవితాంతం కృషి చేసిన సి.పి. బ్రౌన్ 1820లో కడప కలెక్టరుకు సహాయకునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. 15 ఎకరాల తోట, బంగళాను మూడువేల వరహాలకు కొన్నాడు. ఆ బంగళా శిథిలాల నుంచి ఆవిర్భవించిందే నేటి సి.పి. బ్రౌన్ గ్రంథాలయం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయన శాఖలో 1974లో, బ్రౌన్ పరిశోధన విభాగం ప్రారంభింపబడింది. ఆచార్య జి.ఎన్. రెడ్డి పర్యవేక్షకులుగా, బంగొరె (బండి గోపాలరెడ్డి) పరిశోధకులుగా పరిశోధన ప్రారంభించారు. కొన్ని వేల పుటల వ్రాత ప్రతులను, 20 సంపుటాలను (ఒక్కొక్క సంపుటంలో 400 లేఖలు) లండన్ నుంచి తెప్పించారు.

ఈ ప్రాజెక్టు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం పదిహేను వేల రూపాయలను అందజేసింది. 1974 నుండి 1977 వరకు సాగిన ప్రాజెక్టు ద్వారా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, బ్రౌన్ లేఖలు : ఆంధ్ర గీర్వాణ ఛందము (పునర్ముద్రణ): బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు, కడప జాబుల సంకలనము; లిటరరీ ఆటో బయోగ్రఫీ ఆఫ్ సి.పి. బ్రౌన్ అన్న నాలుగు గ్రంథాలను ప్రచురించింది.

పరిశోధన జరుగుతున్న కాలంలో ఆచార్య జి.ఎన్. రెడ్డి బంగొరె పలుమార్లు కడపకు వచ్చి, బ్రౌన్ రచించిన రీడర్లు సాహిత్య ఆత్మకథ ఆధారంగా, కడపలో బ్రౌన్ నివసించిన బంగళా శిథిలాలను గుర్తించి, కలెక్టర్ డా॥ పి.ఎల్. సంజీవరెడ్డి గారిని కలుసుకున్నారు. బ్రౌన్ సాహిత్య యజ్ఞం జరిపిన స్థలంలో, ఆ భాషా జీవి స్మృతి చిహ్నంగా గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టమని అభ్యర్థించారు. అందుకు డా. ఆరుద్ర వత్తాసు పలికారు. డా॥ సంజీవరెడ్డి, స్థలయజమాని సి.ఆర్. కృష్ణస్వామి నుండి బంగళా శిథిలాలున్న 20 సెంట్ల స్థలాన్ని విరాళంగా సేకరించారు. అప్పుడు కడప జిల్లా రచయితల సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్న డాక్టర్ మల్లెమాల వేణుగోపాలరెడ్డి, జానమద్ది హనుమచ్ఛాస్త్రిలను ఆ పనికి పురమాయించారు.

1976 నుండి కార్యదర్శి హనుమచ్ఛాస్త్రి కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి పలుమార్లు ఆర్థిక సహాయం కోసం వినతి పత్రాలు పంపారు. 1986లో స్థలదాత సి.కె. సంపత్‌కుమార్ (సి.ఆర్. కృష్ణస్వామి కుమారుడు) అధ్యక్షుడుగా, జిల్లా కలెక్టరు ప్రధాన పోషకునిగా, హనుమచ్ఛాస్త్రి కార్యదర్శిగా సి.పి. బ్రౌన్ మెమోరియల్ ట్రస్టు ఏర్పాటైంది. ప్రభుత్వ సహకారం మాత్రం లభించ లేదు.



డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి

1987 జనవరిలో కడప కలెక్టర్‌గా వచ్చిన జంధ్యాల హరినారాయణగారు, తెలుగు గ్రామీణ క్రాంతి పథకం నిధుల నుండి మూడున్నర లక్షలు విడుదల చేశారు. 1987 జనవరి 22న తేదీన డా. పుట్టపర్తి నారాయణాచార్యుల అధ్యక్షతన గ్రంథాలయభవనానికి శంకుస్థాపన చేశారు. కడప పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు జి. కృష్ణమూర్తిగారు,



సంస్థ నిధుల నుండి తొలివిడతగా 43 వేల రూపాయలు అందించారు. ప్రధాన భవననిర్మాణం చకచకా సాగింది. ఆరు నెలల తర్వాత నిధుల కొరతవల్ల కొన్ని నెలలపాటు ఆగింది.

తర్వాత వచ్చిన కలెక్టరు ఎ.కె. ఫరీదా, కస్తూరిభా గాంధీ శత జయంతి నిధుల నుండి 60 వేల రూపాయలిచ్చారు. కడప, ప్రొద్దుటూరు దాతలు విరాళాలిచ్చారు. పట్టణంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఒక్కొక్క రూపాయి వంతున 26 వేల రూపాయలు సేకరించటంలో జిల్లా విద్యాశాఖాధికారి డా.ఆర్. సత్యనారాయణ, ప్రాంతీయ పాఠశాల విద్యా సంచాలకులు ఎం. రామస్వామిరెడ్డిల కృషి శ్లాఘనీయం. కలెక్టర్ చందనాఖాన్, డా. పి. సుబ్రహ్మణ్యం, కొందరు దాతల సహకారంతో ప్రధాన భవనం ప్రహరీ, సంకటి నరసింహారెడ్డి విరాళాలతో ముఖ ద్వారం నిర్మితమయ్యాయి.

### గ్రంథ సేకరణ

కడప సమీపంలోని వల్లూరు గ్రామంలో శ్రీ పోతేపల్లి వెంగన్న శ్రేష్ఠి 1927లో స్థాపించిన సీతారామచంద్ర గ్రంథ భాండాగారాన్ని వృద్ధాప్యం కారణంగా, బ్రౌన్ గ్రంథాలయానికి దానంగా అందించారు. ఈ రీతిగా మొదట 2500 విలువైన గ్రంథాలు సేకరింపబడినాయి. క్రమంగా తి.తి. దేవస్థానం, విశాలాంధ్ర విజ్ఞాన సమితి, ఆంధ్ర విశ్వవిద్యాలయం, వావిళ్లరామస్వామి శాస్త్రులు ప్రచురణ సంస్థ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆంధ్ర విశ్వవిద్యాలయం, వారణాసిలోని దివ్యజ్ఞాన సమాజకేంద్రం, మున్నగు సంస్థలు ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మ, ఏలూరు రామచంద్రరావు, గడియారం రామకృష్ణశర్మ, డా. సర్దేశాయి తిరుమలరావు, డా. పుట్టపర్తి నారాయణాచార్యులు, డా. బెజవాడ గోపాలరెడ్డి, సి. అన్నారావు, డా. కొంగర జగ్గయ్య, డా. పొత్తూరి వెంకటేశ్వరరావు, డా. ద్వానా శాస్త్రి, నాగసూరి వేణుగోపాల్, ఆచార్య బిరుదురాజు రామరాజు, జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ ఆనంద బుద్ధవిహార్ ట్రస్ట్, చిన్మయ మిషన్ తెలుగు అకాడమీ, మున్నగు సంస్థలు. పరిశోధకులు, రచయితలు, మరెందరో విలువైన గ్రంథాలను కానుకగా పంపారు. గ్రంథాలయ నిర్వహణకు అప్పటి కలెక్టర్. కె.వి. రమణాచారి, ప్రధాన ప్రభుత్వ కార్యదర్శి కె. జయభారతరెడ్డి (కడపకోటిరెడ్డి కుమారుడు) విద్యాశాఖ కార్యదర్శి జె. శ్రీధరశర్మ సహకారంతో 5 లక్షల రూపాయల మూలనిధిని సమకూర్చారు. సమావేశ మందిరం : 1998లో కలెక్టర్లు, ఏ. గిరిధర్, వి. నాగిరెడ్డి గార్ల ఆర్థిక సహాయంతో భవనం మొదటి అంతస్థులో విశాలమైన సమావేశ మందిరం, డా. బి. శ్రీరామమూర్తి, డా. కనుపర్తి రాధాకృష్ణ, ప్రిన్సిపల్ ఏ. గంగిరెడ్డిల చెరి పాతికవేల విరాళంతో మూడు పరిశోధక వసతి గదుల నిర్మాణం జరిగింది. ఇలా పెరిగి పెద్దదవుటలో బ్రౌన్ శాస్త్రిగా పేరొందిన **జానుమద్ది హనుమచ్ఛాస్త్రి** కృషి అపారం.




భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



## పద్నాలుగవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

**85**

**12. లోభః ప్రవృత్తి రారమ్భః కర్మణామశమః స్పృహ**
**రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ.**

**వ్యాఖ్య :-** రజోగుణ మభివృద్ధినొందినపుడు మనుజుడు ఏవేవో లేనిపోని కర్మలను, వ్యవహారములను పైనవేసికొనుచుండును. తత్ఫలితముగ అతనికి శాంతి యుండదు. ప్రవృత్తియందే ఎల్లపుడాసక్తి గొనుచుండునుగాని నివృత్తియందుగాదు. అతడు తిను ఆహారమున్ను రాజసముగనే యుండును. నడక, మాటలు కూడా రాజములుగనే యుండును. అతని హృదయమం దనేక విషయాశలు తిరుగాడుచుండును. ఇంద్రియనిగ్రహ మాతనికి పూజ్యము. మామిడికాయ పక్వము కాకుండా పుల్లగానున్నస్థితికి ఈ రజోగుణయుతుని పోల్చవచ్చును. మఱియు రజోగుణమునకు రావణాసురుని దృష్టాంతముగ చెప్పవచ్చును. ఈ శ్లోకమునందు రజోగుణముకలవారికి శాంతియుండదని తెలుపబడినందు వలన, శాంతి నొందుటకు మార్గము రజోగుణమును హృదయము నుండి తొలగించుటయే యని స్పష్టమగుచున్నది.

**13. అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదోమోహ ఏవ చ**
**తమస్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన.**

**వ్యాఖ్య :-** తమోగుణ మభివృద్ధినొందినపుడు జీవునియందు మత్తు, సోమరితనము, అజాగ్రత, బుద్ధిమాంద్యము మున్నగు లక్షణములు గోచరించుచుండును. ఆతని ఆహార పానీయములందును, మాటలందును ఈ తమోగుణమే వ్యక్తమగుచుండును. వగరు మామిడికాయతో ఈ తమోగుణస్థితిని పోల్చవచ్చును. మఱియు కుంభకర్ణుని ఈ గుణమునకు దృష్టాంతముగ చెప్పవచ్చును. ప్రతివారును తమ తమ హృదయములను పరిశోధించుకొని తమయం దేగుణము యొక్క లక్షణములున్నవో పరీక్షించుకొని సాధనాతిశయముచే క్రమముగా ఊర్ధ్వస్థితిని బడయుటకై యత్నించవలెను. చెట్టుమొదలుకు నీటినిబోయుచున్నచో, పిందెయొక్క వగరుదనము నెమ్మదిగా పులుసుదనముగా మారి, ఆ పులుపుదనము తీపిదనముగా పరిణమించి, ఫలము పక్వమై, తుట్టతుదకు రాలిపోవును. అదియే జీవన్ముక్తదశ, అత్తఱి జీవునకు సంసార బంధమునుండి విముక్తి సంభవించును. అయితే ఫలము యొక్క పరిపక్వస్థితి, రాలునట్టిస్థితి చెట్టుయొక్క మొదలుకును నీరు పోయుటవలననే సిద్ధించునట్లు భగవద్ధ్యానము, నిరంతర పరమార్థ సాధన- వీని మూలకముగనే జీవుడు క్రమపరిణమమొంది రజస్తమముల నుండి సత్వమునందుకొని, అటనుండి గుణాతీతపదవిని చేరుకొనును.

**14. యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్**
**తదోత్తమవిదాం లోకా నమలాన్ప్రతిపద్యతే**

**వ్యాఖ్య :-** అంత్యకాలమున చిత్తమున సత్త్వరజస్తమోగుణములలో ఏ యే గుణము ప్రవృద్ధముగ నుండునో తదనుగుణ్యమైన లోకమే, జన్మమే జీవునకు కలుగుచుండునని ఇట చెప్పబడుచున్నది. అంత్యకాలమును సత్త్వగుణ మధికముగనున్నచో ఉత్తమజ్ఞానవంతుల లోకములను జీవుడు పొందగల్గును. అయితే సత్త్వగుణమనునది ఒక్క క్షణములో ఏర్పడునది కాదు. చిత్తమునందలి తమోగుణ, రజోగుణ సంస్కారములు, వృత్తులు తొలగి, సత్త్వగుణ సంస్కారమేర్పడుటకు ఎంతయో సాధన, ప్రయత్నము అవసరము. జీవితకాలమంతయూ అట్టి సత్ప్రయత్నమాచరించు చుండిననే, పుణ్యకార్యములు, పరోపకారభావనలు కలిగియుండిననే అంత్యకాలమున చిత్తము సత్త్వగుణమయము కాగలదు. అంతియే కాని ఏ ఒక్క క్షణములోనో, ఏ ఒక్క సంకల్పముచేతనో, ఏ ఒక్క వాక్యముచేతనో అమాంతముగ అట్టి సత్త్వగుణస్థితి యేర్పడుట కష్టము. మఱియు బహుప్రయత్నలభ్యమగు అట్టి అంత్యకాలగుణముపైననే భావిజన్మ భావిలోకము ఆధారపడియుండును. కావున జీవుడు శ్రద్ధతో తన యావజ్జీవితమును అట్టి సత్త్వగుణమును తద్వారా విశుద్ధ సత్త్వగుణమును (గుణాతీత స్థితిని) సంపాదించుటకై యత్నశీలుడు కావలయును. జీవితమంతయు పాపకార్యములు చేసినచో చిత్తము అంత్యకాలమున తమోగుణప్రాబల్యము గలిగియుండును గావున తత్ఫలితముగ మనుజుడు నీచలోకములనే పొందును. ఈ విషయమును రాబోవు శ్లోకములయందు భగవానుడు తెలుపగలరు.

'దేహభృత్'- (దేహమును ధరించువాడు) - అను పదముచే వాస్తవముగ జీవుడు దేహము కంటె వేఱని తెలియుచున్నది. ధరింపబడునది ధరించువానికంటె సదా వేఱుగనే యుండునుగదా! 'కిరీటమును ధరించెను, వస్త్రములను ధరించెను' - అను వాక్యములచే ఆయా కిరీట వస్త్రాదులు మనుజునికంటె వేఱుగ నెట్లుండునో, అట్లే దేహమును ధరించు జీవునికంటె దేహము వేఱుగనే యుండును. ఈ సత్యమును తెలిసికొని మనుజుడు దేహభావనను వీడి దేహసాక్షియగు ఆత్మభావనయే గలిగి యుండవలెను.

'ఉత్తమవిదాం అమలాన్'- అని చెప్పుటవలన అట్టి సత్త్వగుణోపేతుడు జ్ఞానవంతులుండు నిర్మలలోకములచే పొందునని స్పష్టమగుచున్నది. అట్టి వినిర్మల వాతావరణము అతని పురోభివృద్ధికి, శాశ్వత బంధవిముక్తికి అచ్చోట సహాయభూతముగ నుండగలదు.

(తరువాయి వచ్చే సంచికలో)


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# భారతరత్న, పద్మ పురస్కారములను ప్రథమ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టారు

'పద్మశ్రీ' బిరుదులను వివాదంలోకి తీసుకోవడం, వ్యాఖ్యాలు వెయ్యడం సబబు కాదు. అది అసహనపరులు ఉక్రోషమని కొందరు భావిస్తున్నారు.

పద్మశ్రీ వంటి బిరుదులను వారి వారి ప్రతిభలను ప్రశంసిస్తూ యిచ్చారు. దేశ పాలక అధినేత, త్రివిధ సైనకదళాల అధిపతి, రాజకీయ పార్టీలకు అతీతుడైన రాష్ట్రపతి ప్రదానం చేసినపుడు దాన్ని వారు సంతోషంగా స్వీకరించినపుడు పత్రికలవారూ, ప్రచార మాధ్యం పదే పదే వారి పేరు ముందు మకుటంగా వేస్తునప్పుడు, వారి నిర్మాతలు సంతోషసంభరితంగా వేస్తున్నప్పుడు బిరుదు స్వీకర్తల తప్పు ఉంటుందని ఓ భారతపౌరునిగా నేను భావించడం లేదు. అయినా వేయి చిత్రాలలో నటించిన బ్రహ్మానందం, లక్షలూ కోట్లాది జనుల అభిమానం ఎప్పుడో సంపాదించిన 'మోహన్ బాబు'కూ ఇప్పుడు బిరుదులను తెరపై వేసుకోవడంలో క్రొత్తగా వారికి కలిసివచ్చేది లేదు. చెడుగా ప్రవర్తించినప్పుడు గర్హించండి. ఇప్పుడు కొత్తగా వచ్చిన వ్యాఖ్యాలు గడ్డి బొమ్మల దహనాలు (పశువుల మేతను దహనం చేసి పాపం కట్టుకుంటున్నాం. సినిమా కథల్లో ఇలాంటి దృశ్యాలు చూపించినపుడు నిరసనలు శాంతి యుతంగా తెలుపండి) అయినదానికీ కాని దానికీ బంధం తెగి పోయిందనీ తలకు నీళ్లు పోసుకోవడం, పిండప్రదానాలు చేయడాన్ని గర్హించండి. వారి దహనాలను వీధుల్లో చేయడానికి మన మెవరం?



బాబూ రాజేంద్రప్రసాద్

కళ (సంగీతం, శిల్పం, చిత్రం, సినిమా, రంగస్థలం, ఫోటోగ్రఫీ), సమాజసేవ (దాతృత్వం, సేవ): ప్రజా సంబంధాలు (ప్రజాజీవితం, మానవహక్కులు, రాజకీయాలు): సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (పరిశోధన, ఐటీ, న్యూక్లియర్ సైన్స్, స్పేస్); వాణిజ్యం, పరిశ్రమలు (బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపారం, టూరిజం); వైద్యం (ఆయుర్వేదం, హోమియో, సిద్ధ, అల్లోపతి, నాచురోపతి); విద్య, సాహిత్యం (జర్నలిజం, బోధన, పుస్తక రచన, అక్షరాస్యతా కృషి, విద్యా సంస్కరణలు) పౌర సేవ (కార్యనిర్వహణ పరంగా ప్రభుత్వ ఉద్యోగులకు); క్రీడలు (అథ్లెటిక్స్, సాహసం, పర్వతారోహణ, క్రీడాభివృద్ధి, యోగా) వన్యప్రాణి సంరక్షణ, భారత సంస్కృతి పరిరక్షణ, ప్రచారం లాంటి ఏ రంగంలోనైనా అసామాన్యమైన కృషి చేసినవారికి ఈ పద్మ అవార్డులు ప్రదానం చేయడం ద్వారా వాళ్లను గౌరవించు కోవడం, తద్వారా వాళ్ల స్ఫూర్తి యావజ్జాతికీ అందుతుందనేది అందులోని అంతరార్థం.

### కీ॥శే॥ మినహాయింపు


సర్వసాధారణంగా మరణించిన వారికి ఈ పురస్కారాలు ప్రదానం చేయరు. కానీ 'అత్యధిక అర్హత' కలిగిన వ్యక్తుల విషయంలో దీనికి సడలింపు ఉంది. అదీ, అవార్డులు ప్రకటించేనాటికి ఏడాదిలోపున మరణించి వుంటేనే! గత ఏడాది సంగీత స్రష్ట భూపేన్ హజారికాకు ఇటీవలే పద్మభూషణ్ ప్రదానం చేశారు. సాధారణంగా ఒక పద్మ పురస్కారాన్ని ప్రకటించిన ఐదేళ్ళకుగానీ, మరో మెట్టున ఉండే అవార్డును ఇవ్వరు. అంటే ఈ ఏడాది పద్మశ్రీ గెలుచుకున్నవారికి పద్మ భూషణ్ ఇవ్వాలన్నా, పద్మభూషణ్ అందుకున్నవారికి పద్మ విభూషణ్ ఇవ్వాలన్నా ఐదేళ్లు ఆగాల్సిందే! అయినప్పటికీ అత్యధిక అర్హత కలిగిన వ్యక్తుల విషయంలో అవార్డులకమిటీ ఈ నిబంధనను సడలించవచ్చు. అలాగే ఈ క్రమంతో నిమిత్తం లేకుండా నేరుగానే అత్యున్నత అవార్డు (పద్మ విభూషణ్)ను కూడా ఇవ్వవచ్చు.

ప్రతి ఏడాది ప్రధానమంత్రి 'పద్మశ్రీ అవార్డుల కమిటీ'ని ఏర్పాటు చేస్తారు. కేబినెట్ సెక్రటరీ హోమ్ సెక్రటరీ, ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి, రాష్ట్రపతి కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. వీళ్ళు కాకుండా ఇతర రంగాల ప్రముఖులు కూడా భాగస్వాములవుతారు. ఈ కమిటీ... రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రభుత్వాలు, మంత్రిత్వ శాఖలు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలు; అందరినీ అన్నింటినీ నిర్దేశిత ఫారం, తగిన పత్రాలతో ప్రతిపాదనలు పంపమని ఆహ్వానాలు పంపుతారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిల్లాలకు ఇలాంటి ఆహ్వానాలు పంపి ప్రతిపాదనలు తీసుకుంటాయి. భారతరత్న, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీతలు కూడా ఎవరి పేరైనా సూచించవచ్చు. అంతేకాదు, వ్యక్తిగత స్థాయిలో ఎవరైనా తమ పేరు సూచించవచ్చు. ●

## పద్మ పురస్కారాలు

- 1954లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ పద్మ అవార్డులను ప్రవేశపెట్టారు.
- ప్రతీ సంవత్సరం గణతంత్ర దినోత్సవాన వీటిని ప్రకటిస్తారు.
- భారతదేశం తన ముద్దుబిడ్డలను గౌరవించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న పురస్కారాలలో భారతరత్న అత్యున్నతమైనది. పద్మవిభూషణ్ ద్వితీయ, పద్మభూషణ్ తృతీయ, పద్మశ్రీ చతుర్థ స్థానాల్లో ఉంటాయి.
- ఇంతవరకు 41 మందికి భారతరత్న, 288 మందికి పద్మవిభూషణ్, 1169 మంచి పద్మభూషణ్, 2497 మందికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి.
- భారతరత్న అవార్డుకు ప్రతిపాదనలు స్వీకరించడం జరుగదు. వాటిని నేరుగా ప్రధానమంత్రే రాష్ట్రపతికి సిఫార్సు చేస్తారు. సంవత్సరానికి మూడుకు మించకుండా ఇస్తారు.
- కేంద్ర తొలి విద్యాశాఖా మంత్రి అబుల్ కలామ్ ఆజాద్ తనకు భారతరత్న ఇవ్వడాన్ని సున్నితంగా తిరస్కరించారు. తానూ సెలక్షన్ కమిటీలో ఉన్నానన్న కారణంగా. ఆయన మరణానంతరం 1992లో ప్రదానం చేశారు.
- నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ప్రకటించిన (1992) భారతరత్న పురస్కారాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది. కారణం? ఆయన మరణించినట్లుగా ధ్రువీకరణ ఏమిటన్న ప్రజాహిత వ్యాజ్యానికి జవాబు ఇవ్వలేకపోవడం వల్ల, పురస్కారాల చరిత్రలో ఒక అవార్డును వెనక్కి తీసుకోవడం ఇదే ప్రథమం.
- విదేశీ సంతతి వాళ్లలో భారతరత్న స్వీకరించినవాళ్ళు : భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరిస్సా (1980), ఆఫ్ఘనిస్థాన్ యోధుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ (1987) దక్షిణాఫ్రికా సూరీడు నెల్సన్ మండేలా (1990)
- 2011లో క్రీడాకారులకు కూడా భారతరత్న ఇవవచ్చునన్న సవరణ చేశారు.

Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# తులసి మహిమ

తులసి మొక్క మహిమను ఒక నిజమైన సంఘటన ద్వారా తెలుసుకొందాం. రాజస్థాన్‌లో జైపూర్ సమీపంలో 'లదాణా' అనేది ఒక ప్రదేశం. అది ఒక చిన్నపాటి సంస్థానం. ఆ సంస్థానాన్ని ఒక రాజు పరిపాలిస్తున్నాడు.

ఒక రోజు సాయంత్రం రాజుగారి యొక్క ముసల్మాను నౌకరు ఏదో పనిమీద రాజు దగ్గరికి వచ్చాడు.రాజు చూపు అనుకోకుండా ఆ ముసల్మాను మెడపై పిడుగు పడింది. ముసల్మాన్ యొక్క మెడలో తులసీమాల ఉండటం గమనించారు రాజు. వెంటనే రాజు అతడిని "ఏమిటి విషయం? నువ్వు హిందువుగా మారావా?" అని అడిగారు. "లేదు మహారాజా! నేను హిందువుగా మారలేద"ని ముసల్మాన్ అన్నాడు. "అయితే తులసిమాలని ఎందుకు వేసుకొన్నావు" అని రాజు ప్రశ్నించాడు.

"రాజుగారూ! తులసిమాలకు గొప్ప మహిమ ఉన్నదండి" అని అతడు చెప్పాడు.

ఏం మహిమ ఉంది" అన్నాడు రాజు.

"రాజుగారూ! నేను మీకు ఒక నిజమైన సంఘటనను తెలియజేస్తా వినండి"

"ఒక రోజు నేను మా అమ్మగారి ఇంటికి వెళుతూ ఉన్నాను. సూర్యుడు అస్తమించాడు. ఇంతలో నాకు ఇద్దరు ఛాయాపురుషులు కనిపించారు. హిందువులు ఈ ఛాయాపురుషులను యమదూతలు అని పిలుస్తారు. వారి యొక్క భయంకర ఆకృతిని చూసి నేను చాలా భయపడిపోయాను. అప్పుడు వాళ్ళు అన్నారు.

"నీ మృత్యువు కాదు. ఇప్పుడే ఒక యువకుడగు రైతు ఎద్దుబండిని పరుగెత్తించుకుంటూ ఇక్కడికి వస్తాడు. ఇక్కడ ఏదైతే గొయ్యి ఉందో దానిలో ఆ ఎద్దుబండి యొక్క చక్రం ఇరుక్కుని పోతుంది. ఎద్దుల మెడలపై ఉన్న కాడి విరిగిపోతుంది. ఆ ఎద్దులను మేము ప్రేరేపించి వాటికి ఉద్రేకాన్ని కలిగిస్తాము. అప్పుడు ఆ రెండింటిలో కుడివైపున ఉన్న ఎద్దు అత్యంత ఉగ్రరూపం దాల్చి, ఆ యువ రైతు యొక్క కడుపులో తన కొమ్ముతో పొడిచేస్తుంది. ఈ కారణంగా అతనికి మరణం సంభవిస్తుంది. మేము అతడి జీవాత్మను తీసుకొని వెళ్ళిపోవడానికి ఇక్కడికి వచ్చి ఉన్నాము" అని ఆ యమదూతలు చెప్పారు.

"రాజుగారూ! నేను అల్లా సాక్షిగా చెబుతూ ఉన్నాను. నేను ఆ యమదూతలకు చేతులు జోడించి ఇలా ప్రార్థించాను. "ఈ సంఘటన చూడడానికి నాకు అనుమతి నివ్వండి. ఈ దాసుడు చాటున దాక్కొని ఈ సంఘటనను చూడగలిగే ఆజ్ఞను ప్రసాదించండి. వారు అనుమతినిచ్చారు. నేను దూరంగా నిలబడి ఒక చెట్టు వెనుకవైపు నుండి అక్కడ జరిగే సంఘటనను పూర్తిగా చూడసాగాను.

కొంతసేపటికి ఆ గతుకుల మార్గం మీదుగా ఒక ఎద్దుల బండి పరుగులు తీస్తూ వచ్చింది. ఆ యమదూతలు ఏ విధంగా చెప్పారో అదే విధంగా ఆ ఎద్దుల బండి చక్రం గోతిలో పడి బండి ఆగిపోయింది. ఆ ఎద్దులు ఉద్రేకానికి లోనయ్యాయి. యువరైతు వాటిని అదుపు చెయ్యడంలో సఫలుడు కాలేకపోయాడు. ఆ ఎద్దులు



అతడిని కుమ్ముతూ కొంతదూరం తోసుకుపోయాయి. అందులో ఒక ఎద్దు ఘోరంగా అతడి కడుపులో కొమ్ముతో కుమ్మింది. అతడు మరణించాడు.

రాజు : తరువాత ఏమయ్యింది?

"రాజా! ఆ యువకుడు మరణించిన తరువాత నేను చెట్టుచాటు నుండి బయటకి వచ్చాను. అతడి రూహ్ (జీవాత్మ) ఎలా ఉంటుందో అని చూశాను.? చివరికి ఆ యమదూతలను అడిగాను

"ఇతడి రూహ్ (జీవాత్మ) ఎక్కడ? ఎలా ఉంటుంది?" ఆ యమదూతలలో ఒకడన్నాడు. "ఈ జీవుడు మా చేతులకు చిక్కలేదు. ఇతడి మృత్యువు మాత్రం ఇదే విధంగా జరుగవలసి ఉంది. అలాగే జరిగింది. కానీ ఎద్దు ఎక్కువగా కుమ్మడం వలన అతడు ఎక్కడ మరణించాడో అక్కడ ఒక తులసి మొక్క ఉంది. ఎక్కడ తులసి మొక్క ఉంటుందో అక్కడ మరణించడం వలన జీవుడు భగవంతుడగు శ్రీహరి యొక్క ధామానికి చేరుకుంటాడు.

రాజా! అప్పటి నుండి నాకు ఎలా అనిపిస్తూ ఉందంటే మరణించిన తరువాత నేను బిస్తు (స్వర్గం)కు వెళతానో లేదో జఖ్ (నరకం) కు వెళతానో నాకు తెలియదు. అందువలన తులసీమాలను ధరిస్తూ ఉన్నాను. దీనివలన కనీసం మీ భగవంతుడగు శ్రీహరి ధామానికైనా వెళ్ళగలిగే అవకాశం లభిస్తుంది, అని అప్పటి నుండి నేను తులసిమాల ధరిస్తూ ఉన్నాను" –అన్నాడు.

తులసిమొక్కకు దివ్య మహిమ గలదు. అందుకే హిందువులలో ఎవరికైనా అంత్య సమయం అనిపించినప్పుడు వారి కోటలో తులసి ఆకులను, గంగా జలాన్ని పోయడం జరుగుతోంది. గంగాజలం వలన సర్వపాపాలు నశించునని హిందువుల నమ్మకం. దాని వలన జీవునికి సద్గతి కలగాలని, భగవంతుని యాత్రలో అతడు ముందుంటాడని నమ్మకం.

– **కె. మల్లికార్జున**, బళ్ళారి

## మనమంతా ఒకటి!

మనమంతా ఒకటి! మనుషులందరొకటి!
మనసు మనసు ఒక్కటైతె
మనుషులందరేకమైతే
మంచిదనం కలకాలం వర్ధిల్లును లోకంలో ॥మనమంతా॥

మనం మనం విడిపోయాం మంచిదనం వదిలేసాం!
కులాలని, కూటాలని ఒకరిని ఒకరు ద్వేషించాం!
కలిసికట్టుగా మనం భుజం భుజం కలుపుదాం!
విడగొట్టే నినాదాల్ని సలాం కొట్టి వదిలేద్దాం!! ॥మనమంతా॥

చెయ్యి చెయ్యి కలిపితే చెయ్యలేనిదేముంది!
చెయ్యి చెయ్యి కలబడితే కలిసొచ్చేదేముంది!
పోరులోనూ ఏముంది పొత్తులోనే బలముంది!
మనదంతా ఒకే మతం మనమంతా మనుషులం!!

– **మురళీధర్**, ముంబాయి

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

**Bhimas Deluxe Hotel**


**(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)**

**34-38, G.Car Street (Near Railway Station),**
**TIRUPATI - 517 501 (A.P.)**
**Phone : 0877-2225521, 6669199, Fax : 2225471**
**Website : www.bhimasdeluxehotels.com**
**E-mail : bhimasdeluxe@rediffmail.com**

# మాదీ స్వతంత్ర దేశం! మాదీ స్వతంత్రజాతీ!

### -ఉద్రేక భక్తిపరజాతీయ గీతం వ్రాసిన తెలుగువాడు-

## బాలాంత్రపు రజనీకాంతరావు!



వీరికీ, నాకూ విశాఖలోని 'కళాభారతి' వేదికలో ఒకేసారి సత్కార(ర్యం)ం చేసి గణనీయుడైనవాడు 'మహర్షి' యద్దనపూడి అయ్యన్నపంతులు.

**మాదీ స్వతంత్ర దేశం**
**మాదీ స్వతంత్ర జాతీ!**
**భారతదేశం మా దేశం**
**భారతీయులం మా ప్రజలం!**
**ఆలయమ్ముల శిల్ప విలాసం**
**ఆరామమ్ముల కళా ప్రకాశం!**
**మొగల్ సమాధుల రసదరహాసం**
**మాకు నిత్యనూత నేతిహాసం!!**

-అంటూ రాయప్రోలు వంటి దేశభక్త మహాకవులకు దీటుగా పాటలు వ్రాసి తనే స్వరములు కూర్చి దేశమంతటా దీప్తి నొందింపజేసినవాడు. ఈయన కృతుల నెన్నిటినో టంగుటూరి సూర్యకుమారి రసస్ఫూర్తిగా పాడి, భారత స్వాతంత్ర్యోద్యమానికి పదునుపెట్టింది. ఆమె ఆ రోజుల్లో ఆలపించిన గీతాలు ప్రజల గుండెల్లో కత్తుల్లా దూసుకుని పోయాయి. ఉడుకు రక్తాన్ని ఉత్తేజపరిచాయి!

**ఆయన ముద్దుపేరు 'రజని'**
**భావోద్రేకపూరితంగా స్పందింప చేయడంలో రజని!**
**లలిత సంగీత రవళిలో ఎలమావి కోయిల!**
**రజనీపాట వినిపిస్తుందంటే కోయిల కూయడం**
**మానేస్తుంది.**

**పాడవే కోయిలా పంచమస్వరమెత్తి ॥పా॥**
**బయలు పచ్చని మ్రాకు - పాటలాలకించేని**
**చలనరహిత సదాన శిశియు తిలంకించేని**
**పాడవేపాడు మువ్వ మధురధరాన ॥పాడ॥**
**ఇలా పసిడి మెరుంగుల తళతళలు**
**గౌతమీ కృష్ణల గలగలలు**
**గుడిజేగంటల గణగణలు**
**మెరిసి మొరిసి మరపించిన శుభ సమయము తల్లీ!**

-వంటి పాటలను విన్నప్పుడు - శంకరంబాడి రజనీ లిరువురూ ఏమైనా కూడ బలుకున్నారానని పిస్తూంది.

**మహోదయమాయెనహో! అహో**
**శుభోదయ మాయెనహో!**
**తూరుపు వాకిలి బంగరు తలుపులు**
**జయగంటల గణగణలోన**

-అలాగే తత్వపరంగా ఉంటూ రవీంద్రకవీంద్రుని తలపించే-

**'ఒకరయినా నీ కేకకు ఓయని రాకున్నా-**
**ఒక్కడవే బయలుదేరు - ఒక్కడివే బయలుదేరు**
**ఒక్కడవే ఒక్కడవే ॥**
**మనసు విప్పి లోలోపల**
**మర్మమేదో కరమెత్తి నీకు నీవే చెప్పవోయి!**
**పిడుగు మంట కాల్పులలోనా**
**పడిమండే నీ గుండెల ఒంటిగానె వెలుగనీయి!**

రజనీ వ్రాసిన గీతాలలో ప్రబోధగీతం. అలాగే దేశభక్తీ పరమైన-

**స్వతంత్ర భారత జననీ! నీకిదె**
**నితాంత నవనీరాజనము**
**అశేష పూజా శిరీషములతో**
**అగణిత నరనారీ జనమూ**

-అంటూ స్వాతంత్ర్యము వచ్చిందనే పులకింతతో వ్రాసిన గీతం.

నిజం చెప్పాలంటే తెలుగు కవులు పరతంత్ర పాలనపోవడానికి - మనవారు తొలకరించిన సాహితీ వసంతం అనంతమైనది. గాంధీగారు స్వరాజ్య పోరాటం సమయంలో ఆంధ్రదేశం వచ్చినపుడు ఆడవాళ్లు ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలన్నిటినీ మంగళసూత్రములతో సహాయిచ్చి, రెండు పసుపు కొమ్ములను మెడలో కట్టుకున్నారు. వేంకట ప్రభువుకు నిలువుదోపిడీ మ్రొక్కు చెల్లించినట్లు యిచ్చారు.

ఎంత బంగారం ఎంత బంగారం ఎన్ని మణుగుల బంగారం! ప్రతిగా స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత గాంధీగారు కానీ, నెహ్రూగారుగానీ ఆంధ్రులను సవతి తల్లి పిల్లలుగానే చూసారు.

బాలాంత్రపు రజనీకాంతరావు వృత్తిపరంగా ఆకాశవాణిలో పనిచేసే వారు లలిత గీత సంగీత ప్రయోక్తగా తాను లలిత గీతాలు వ్రాయడమే గాకుండా ఎంతోమంది రచయితలను ప్రోత్సహించారు. ఆయన లలిత గీత సౌందర్యాన్ని దేశానికి రుచ్యం చేసినది టంగుటూరి సూర్యకుమారి. ఆమె గాత్రానికి దీటైన గాత్రం మరెవరికీ అబ్బలేదు. ఈ తెలుగు లలితగీత స్రవంతితో ఇతర భాషలవారిని కూడా పులకింప చేసారు. ఆమె మరణానన్తరం కూడా ఈమె గీతాలకు మరణం లేకపోయింది. 'మా తెలుగు తల్లికి మల్లెపూ దండ" గీతాన్ని తొలుత పాడిందీ ఆమెయే.

మన దురదృష్టం కారణంగానే సాంకేతిక విజ్ఞానం పెరిగి గ్రామఫోను రికార్డులు అదృశ్యమైన తరువాత మన సంగీత మార్దవం కూడా మృగ్యమైంది.

ఏదెలాగున్నప్పటికినీ, లలిత సంగీతంలో, శాస్త్రీయ సంగీతంలో, సినిమా సంగీతంలో 'శ్రావ్యత' తగ్గింది. మృదంగ వాయిద్యాలు జోరు పెరిగి సాహిత్యమంతగా వినిపించడమే లేదు. బాలాంత్రపు రజనీకాంత్‌రావుగారు ఇటీవల 90 ఏండ్లు పూర్తి చేసుకున్నట్లు విన్నాను. సంజీవ శరదశ్శతం అన్నట్లు వారు నిండు నూరేండ్లు జీవించాలని భగత్పాదాలను ప్రార్థించుచున్నాను. ●

## నెల్లూరు కవి నాగేశ్వరరావుకు ఎక్స్‌రే అవార్డు ప్రదానం చేస్తున్నారు



ఎక్స్‌రే 2013 జాతీయ స్థాయి అవార్డు కవి కె.వి. నాగేశ్వరరావు కోవూరు నెల్లూరు జిల్లా, రచన 'చైతన్యఝరి'కి లభించింది. విజేతలకు పదివేల నగదు, జ్ఞాపికతో సత్కరించడం జరుగుతుంది. సాహిత్యప్రియులు, కవులు, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ అవార్డు నిర్వహణ ముప్పది మూడు సంవత్సరాలుగా పూర్తి చేస్తుండటం బహుదా ప్రశంసనీయం.


ప్రధాన అవార్డుతోపాటు మరో పదిమందికి ఉత్తమ పురస్కారాలు ఇస్తున్నారు. ఉత్తమ కవితా పురస్కారాలు అవనిగడ్డ సూర్యప్రకాష్ (విజయవాడ) 'మహాయాత్ర' ఈతకోట సుబ్బారావు (నెల్లూరు) 'అంటుకట్టు', శిఖా ఆకాష్ (నూజివీడు) 'ఆధునిక గాయం', శ్రీమతి బి. కళాగోపాల్ (నిజామాబాద్) 'అర్థం -అవనీ', జి. విజయలక్ష్మి (హైదరాబాద్) 'పాస్‌వర్డ్', పర్కపెల్లి యాదగిరి (సిద్దిపేట) 'వాడు', గుర్రాల రమణయ్య (నెల్లూరు) 'మట్టితల్లి', బండారి రాజ్‌కుమార్ (పాతమగ్ధుంపురం, వరంగల్) 'మనిషి', జనజ్వాల (వనపర్తి) 'నాకు కూడా శత్రువు వున్నాడు', మందరపు హైమవతి (విజయవాడ) 'వెంటాడే పీడకల' అందుకోనున్నారు. పోటీ నిమిత్తం 336 కవితలు వచ్చాయని, ప్రముఖ సాహితీవేత్త, కవి శ్రీ ఇంద్రకంటి శ్రీకాంతశర్మ (హైదరాబాద్) న్యాయనిర్ణేతగా వ్యవహరించారని ఎక్స్‌రే అధ్యక్షులు కొల్లూరి తెలియజేశారు.

# దాసోహం కౌసల్యేంద్రస్య:- అంటే ఫరవాలేదు

సీతామహాలక్ష్మికి శ్రీరాముడంటే ధర్మం. ఆదర్శమూర్తి పరిత్యజించాడని తన బిడ్డను తనలోనే కలుపుకుంటూ భూదేవి కూడా రామధర్మాన్ని అభినందించి వెళ్ళిందంటే- ఆ రామరాజ్య ధర్మాన్ని ప్రశంసించినట్లే! అటువంటి ధర్మమూర్తికి తనకంటూ ఏవీ కోరని ధర్మమూర్తి ఆంజనేయులు దాసోహం అని పాదాల ముందు మోకరిల్లి నమస్కరించాడంటే ఆ విషయాన్ని కూడా అభినందించాల్సిందే! ఏఁవిటండీ - అలాంటి ధర్మపురుషులైన ఆంధ్రజాతి పౌరుషాన్ని విడిచి హస్తినాపుర నాయకులు తమ ముక్కు కోసినా, రక్తం స్రవిస్తున్నప్పటికినీ, తమ రక్తాన్ని తామే త్రాగుతున్నారే గాని, కించిత్తెలివితేటలు కలిగి ఆలోచించరేమి- యని 'భూమాత' అశ్రుపూరిత నేత్రాలతో నాకు దర్శనమిచ్చినట్లు కల వచ్చింది.

దేశస్వాతంత్ర్య పోరాటానికి ముందే - ఆంధ్రులు తమ భాషా సంస్కృతుల కోసం పోరాటం చేసిందని చరిత్ర చెబుతూంది. అయినా స్వాతంత్ర్యం కోసం భారతీయుల పోరాటం చేస్తున్నారని, యావదాంధ్రులూ తమ మాన, ప్రాణ త్రాణములన్నీ స్వాతంత్ర్య పోరాటం వైపు లగ్నమరిచి ఆగర్భ శ్రీమంతులు కూడా గర్భదరిద్రులయ్యారు. గాంధీగారి పోరాటం వలన ప్రయోజనం లేదనీ, అది హింసా పోరాట మని గ్రహించిన నేత నేతాజీ సుభాష్‌చంద్రబాబు ఆజాద్ హింద్ ఫౌజు సైన్యపోరాటానికి సిద్ధమైనపుడు, పశ్చిమగోదావరి జిల్లాల్నుంచీ- ఓ క్షత్రియ కుటుంబరాజుగారు, బోసు సైన్యంలో చేరి కల్నల్ రాజుగా, తన యవన జీవితాన్ని దేశం కోసం అర్పణం చేసారు. ఇలా ఎందరో ఆవేశపరులూ, దేశభక్తిపరులైన 'ఆంధ్రులు' అసంఖ్యాకంగా పాల్గొనినట్లుగా ఇతర భాషాయోధులు లేరు- అని వారిని నేను శంకించను. నా జ్ఞాన చక్షువులకు వారు రాలేదు. గాంధీగారు ఆంధ్రదేశం వచ్చినపుడు ఆయన్ను వేలాది జనం తరలిరాగా కోడేరు వస్తాదు వేంకట్రాజు సోదరులిరువురే, పదివేలమందిపైగా జనులను ఒక్కచేత్తో నెట్టివేసి రక్షణ కల్పించారు.

ఇలాంటి వీరులు లేరు సరికదా, గాంధీగారికి సలహాలనిచ్చి, ప్రజా సంక్షేమ విషయాల్లో, ఆయనకు ఒక ప్రక్క చేదోడవుతూ వచ్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు- ఇటు తన ఆంధ్రప్రాంత సౌభాగ్యోన్నతికి ఆంధ్రాబాంకు, భారతలక్ష్మీ బాంకు, హిందూస్థాన్ ఇన్‌సూరెన్స్ కంపెనీల నెన్నిటినీ స్థాపించారు. బందరులో కళాశాలలూ, విద్యాలయాలు ఏర్పడడానికీ, 'కృష్ణాపత్రిక' అభ్యున్నతికీ దోహద కుడయ్యారు- గానీ ఢిల్లీలోనే కూర్చుని గాంధీ నెహ్రూ వంటి నాయకులకు పాద సేవ చేయ లేదు. ఇదే ఆంధ్రుల ఆత్మగౌరవం అను విషయాన్ని ఎన్టీయార్ ఆయువుపట్టుగా తీసుకుని కాంగ్రెస్‌కో గుణపాఠం చెప్పారు. 'ఆంధ్రులు' అనే ఒక జాతి జాతీయ భావనతో కూడినవారని, ప్రపంచానికి తెలియచేశారు. ఆయన కూడా కుటుంబ పాలన కతీతులు కారని తెలిసింది. ఆ కుటుంబ కలతలే ఆయన అధికార సింహాసనాన్నుంచీ తొలగించాయ్. వారైనా తొమ్మిదేళ్ళకన్నా ఎక్కువ కాలం ప్రజాపాలన చేయలేక పోయారు. నియంతపాలనగానూ, అధికార, అమాత్య గణాన్ని చేతిలో పెట్టుకోవడంలో, వారికి వేరు దారిలేక కాంగ్రెసుకే పట్టంగట్టారు. వై.యస్.




రాజశేఖరుడి పాలనం అటు కేంద్రం అడుగు జాడల్లో ఉంటూనే, అన్నివర్గాల సంక్షేమానికీ కృషి చేసారు. రాష్ట్రంలో ఎన్నో జలవిద్యుత్ప్రాజెక్టులను చేపట్టి, ప్రజల నెత్తిన పన్నుల మొట్టి కాయలు మొట్టకుండా రాష్ట్రానికెన్నో మేల్పనులు తలపెట్టారు. రెండవసారి ఘనవిజయంతో ముఖ్య మంత్రియైన కొద్దినెలలకే లాల్‌బహదూర్ శాస్త్రిలాగా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీలా, ఫిరోజ్‌గాంధీలా అనూహ్య ప్రమాదమరణం చెందారు. అంతవరకూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ 'అహో-ఒహో' పొగిడి గంతేసిన నాయకులు ఆయన మీదెన్నో ఘోర అవినీతి ఆరోపణలు చేయడం వింతల్లో వింతైన విషయం. మాకు రాజకీయాలు పట్టనందున మేము రాజకీయాల కెక్కువగా పోవడంలేదు. కానీ ఎవరెంతటి భూమ్యాకాశములు దద్దరిల్లేంతటి పతివ్రతా ప్రకటనముల్జేసిననూ, పతివ్రతా లక్షణం ఎవరివద్దా లేదనీ, కొద్దోగొప్పో తింటారనేది నిజం కావచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిస్థితే చూడండి- రాజకీయాలాడే క్రికెట్ ఆటలో ప్రజలే నలిగిపోతున్నారు. రాష్ట్రాభివృద్ధిని అలజడులతో తాము కూర్చున్న కొమ్మను తామేనరికేశారు. కేంద్ర ప్రభుత్వ క్రీడారంగంలో పావులై క్రింద పడేశారంటే అది బిడ్డ తల్లిని మోసం చేసినట్లే! అందు ఇరువైపులా విద్యార్థులసువులు వీడడం - ఆంధ్రదేశానికి భావి పౌరులు లేకుండా పోతారేఁమోనని భూమాత అశ్రువులు రాలుస్తుందా, ఆడపిల్లలు (మూడేళ్ళ వారు సహితము) అత్యాచారాలకు, హత్యా చారములకు గురియై సంతాన సౌభాగ్యాలను ప్రసాదించే 'అమ్మ' లు లేకుండా పోతారాయని భూజనని అశ్రువులు రాలుస్తుందా? తనను తవ్వి మట్టినంతటినీ అమ్ము కుంటారని విలపిస్తున్నదా? తనపై వెలసిన తరులు, గిరులను రెండు వ్రక్కలు చేసి అంతరింపచేస్తున్నారని విలపిస్తున్నదా? ఆంధ్ర విభజనకు కలత నొందినదా? నా కలకు అర్థమేఁవిటి? మీ కర్థమైతే చెప్పండి. మీ స్వార్థం కోసం యువతను బలిపెట్టకండి! ●

